వడ్డీరేట్లు పావు శాతం తగ్గే అవకాశం

ముంబై, ఏప్రిల్ 8: రిజర్వు బ్యాంక్ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి ద్వై-పాక్షిక ద్రవ్యపరపతి సమీక్షను బుధవారం ప్రకటించబోతున్నారు. ఈ సారి సమీక్షలో వడ్డీరేట్లను పావు శాతం తగ్గించే అవకాశాలున్నాయని విశ్లేషకుల అంచనా. ఫిబ్రవరి సమీక్షలోనూ ఆర్బీఐ వడ్డీరేట్లను పావు శాతం తగ్గించిన విషయం తెలిసిందే. మే 2020 తర్వాత తొలిసారిగా వడ్డీరేట్లలో కోత పెట్టింది. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం, అంతర్జాతీయ బ్యాంకులు వడ్డీరేట్లను తగ్గిస్తుండటం, ట్రంప్ టారిఫ్‌లతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న దేశీయ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడానికి ఈసారి సమీక్షలో వడ్డీరేట్లను కోత పెట్టాల్సిన అవసరం ఉన్నదని వ్యాఖ్యానిస్తున్నారు.

జియో ఫైనాన్స్ నుంచి డిజిటల్ రుణాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: సెక్యూరిటీలపై డిజిటల్ రుణాల మంజూరు విభాగంలోకి జియో ఫైనాన్స్ లిమిటెడ్ ప్రవేశించింది. 9.99 శాతం ప్రారంభ వడ్డీతో రుణాలు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించింది. తక్కువ వడ్డీకే కేవలం పది నిమిషాల్లోనే రుణాలు మంజూరు చేయడం జరుగుతున్నదని తెలిపింది. ఇందు కోసం జియో ఫైనాన్స్ ప్రత్యేకంగా యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఒకేచోట అన్ని రకాల ఆర్థిక సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ యాప్‌ను తీర్చిదిద్దినట్టు, తద్వారా వేగవంతంగా రుణాలు మంజూరు చేయడానికి వీలు పడుతుందని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఆర్థిక అవసరాలకోసం షేర్లు, మ్యూచువల్ ఫండ్ల తాకట్టుపెట్టుకొని రుణాలు ఇస్తున్నది. మూడేండ్లలోపు కాలపరిమితితో రూ.కోటి వరకు రుణాలు ఇస్తున్నది.

సైయెంట్ రూ.850 కోట్ల పెట్టుబడి

హైదరాబాద్, ఏప్రిల్ 8: దేశీయ టెక్నాలజీ సంస్థ సైయెంట్ నూతనంగా సెమికండక్టర్ వ్యాపారంలోకి అడుగుపెట్టబోతున్నది. ఈ వ్యాపారాన్ని నిర్వహించడానికి రూ.850 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్, ఎండీ కృష్ణ బొడనపు తెలిపారు. ఈ నిధులను ఇతర పెట్టుబడిదారుల నుంచి ఈ ఏడాది చివరిలోగా సేకరించనున్నట్టు ప్రకటించిన ఆయన.. ఇందుకోసం మర్చంట్ బ్యాంకర్లను నియమించుకోనున్నట్టు చెప్పారు. పలు పరిశ్రమలకు చెందిన కస్టమైజ్డ్ సిలికాన్ చిప్‌లను తయారు చేసి అందించాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకున్నది.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia డ.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

ఓపెన్ ఇ-టెండరు ప్రకటన నం.లు C/E.29/Elec/M/SC/01/PA/OT/2025-26 తేది: 01-04-2025 కు సవరణ నెం.1, తేది: 07-04-2025

PUB/1352

దిగువ ఇవ్వబడిన పని కొరకు 22-04-2025న 15.00 గంటల వరకు భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు ఇ-టెండరు కోరుతున్నారు.

క్ర.సం.1. ఇ-టెండరు నం. etender No. C/E.29/Elec/M/SC/01/PA/OT/2025-26 etender No. E-M-SC-01-OT-2025-26. **ఇంతకుముందు పని పేరు:** సికింద్రాబాద్ డివిజన్-ఎల్‌క్ట్రికల్ మెయింటెనెన్స్ డిపార్ట్‌మెంట్-అమృత్ భారత్ స్టేషన్ పథకంకు సంబంధించి వివిధ స్టేషన్ల వద్ద ప్యాసింజర్ లిఫ్ట్‌లు సరఫరా మరియు స్థాపన (మొత్తం 12 నెం.లు) (ZN, YDD, MDR, PDPL, ZB & BMT స్టేషన్ల వద్ద ప్రతీది 2 నెం.లు) **ప్రస్తుత పని పేరు:** సికింద్రాబాద్ డివిజన్-ఎల్‌క్ట్రికల్ మెయింటెనెన్స్ డిపార్ట్‌మెంట్-అమృత్ భారత్ స్టేషన్ పథకంకు సంబంధించి వివిధ స్టేషన్ల వద్ద ప్యాసింజర్ లిఫ్ట్‌లు సరఫరా మరియు స్థాపన (మొత్తం 8 నెం.లు) (ZN, MDR, PDPL, & ZB స్టేషన్ల వద్ద ప్రతీది 2 నెం.లు) **ఇంతకు ముందు టెండరు విలువ:** రూ. 3,49,02,134.00, **ప్రస్తుత టెండరు విలువ:** రూ. 2,22,71,414.00, **ఇంతకుముందు బయానా:** రూ.3,24,500.00 **ప్రస్తుత బయానా:** రూ.2,61,400.00. **CTF:** రూ. 0.00, **పూర్తి చేయు కాలం:** 9 నెలలు.

సీనియర్ డివిజినల్ ఎల్‌క్ట్రికల్ ఇంజినీర్, (M), సికింద్రాబాద్

A0449

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ http:// www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia డ.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

ప్రొఫార్మా 10-1
బహిరంగ ప్రకటన

PUB/1351

దిగువ సూచించిన సెక్షన్‌లో పూర్తి చేయబడిన సెక్షన్ పైగల రైల్వే లైన్లు మరియు ఆవరణలను వినియోగించు వారందరికీ ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది:

సెక్షన్

సికింద్రాబాద్ డివిజన్: కాజిపేట్-బల్లార్షా సెక్షన్ మధ్య విద్యుదీకరణతో కొత్త BG మూడవ లైన్ నిర్మాణం- ప్రయాణీకుల బహిరంగ రవాణా కొరకు కి.మీ.233.711 నుండి 243.347 వరకు రెచ్ని రోడ్ మరియు బెల్లంపల్లి స్టేషన్ల మధ్య BG మూడవ లైన్ యొక్క కొత్త OHE విద్యుదీకరణ.

దక్షిణ మధ్య రైల్వేలో ప్రయాణీకుల బహిరంగ రవాణా మరియు ఫ్రైట్ సర్వీసెస్ ఆపరేషన్ కొరకు రెచ్ని రోడ్ మరియు బెల్లంపల్లి స్టేషన్ల **OHE లొకేషన్ నెం.233/15 (Km/Ch: 233/329.80m) నుండి 243/23 (Km/Ch.243/620.80) వరకు రెచ్ని రోడ్ (RECH) మరియు బెల్లంపల్లి (BPA) స్టేషన్ల** మధ్య విద్యుదీకరణతో కొత్త బిజి మూడవ లైన్ నుండి 25000 ఓల్ట్, 50Hz, a.c. ఓవర్‌హెడ్ ట్రాక్షన్ వైర్లలో తేది: 20-04-2025న **లేదా ఆ తర్వాత** విద్యుత్ సరఫరా జరుగును. సదరు తేదీన మరియు సదరు తేది నుండి అన్ని వేళలా ఓవర్‌హెడ్ ట్రాక్షన్ లైన్లలో విద్యుత్ సరఫరా జరుగుతున్నట్టుగా పరిగణించబడును మరియు అనధీకృత వ్యక్తి ఎవరూ సదరు ఓవర్ హెడ్ లైన్ సమీపంలో పని చేయరాదు లేదా సమీపించరాదు.

ప్రొఫార్మా 10-2
(ACTM Para 21020, Vol II, Part I : Correction Slip No. 32, Dated 09-10-2020) 25kV ac ELEC ట్రాక్షన్ ప్రారంభం
"రహదారి వినియోగదారులకు హెచ్చరిక"

దిగువ సూచించిన సెక్షన్‌లో 25KV AC ఎలక్ట్రిక్ ట్రాక్షన్ ప్రారంభానికి సంబంధించి ప్రజలకు సమాచారమిచ్చు నిమిత్తం ఈ విధంగా ప్రకటించడమైనది:

సెక్షన్

సికింద్రాబాద్ డివిజన్: కాజిపేట్-బల్లార్షా సెక్షన్ మధ్య విద్యుదీకరణతో కొత్త BG మూడవ లైన్ నిర్మాణం- ప్రయాణీకుల బహిరంగ రవాణా కొరకు కి.మీ.233.711 నుండి 243.347 వరకు రెచ్ని రోడ్ మరియు బెల్లంపల్లి స్టేషన్ల మధ్య BG మూడవ లైన్ యొక్క కొత్త OHE విద్యుదీకరణ.

దక్షిణ మధ్య రైల్వేలో ప్రయాణీకుల బహిరంగ రవాణా మరియు ఫ్రైట్ సర్వీసెస్ ఆపరేషన్ కొరకు రెచ్ని రోడ్ మరియు బెల్లంపల్లి స్టేషన్ల **OHE లొకేషన్ నెం.233/15 (Km/Ch: 233/329.80m) నుండి 243/23 (Km/Ch.243/620.80) వరకు రెచ్ని రోడ్ (RECH) మరియు బెల్లంపల్లి (BPA) స్టేషన్ల** మధ్య విద్యుదీకరణతో కొత్త బిజి మూడవ లైన్ నుండి లైవ్ ట్రాక్షన్ వైర్ ప్రమాదకర సమీపానికి వెళ్లకుండా అత్యధిక ఎత్తుగల లోడ్స్‌తో వెళ్ళు వాహనములను నివారించు నిమిత్తం **రోడ్ లెవల్‌కు ఎగువన 4.78m స్పష్టమైన గరిష్ఠ ఎత్తుతో అన్ని, లెవల్ క్రాసింగ్స్ వద్ద హైటగేజ్‌లు స్థాపించబడినవి.**

లోడ్‌తో వెళ్లు వాహనముల యొక్క కార్యార్థం కొరకు పైన నిర్దిష్టపరచిన ఎత్తుని గమనించవలసిందిగా మరియు రహదారి వాహనములనందు తీసుకెళ్లు లోడ్‌లు ఎట్టి పరిస్థితుల్లోనూ హైట్ గేజ్‌లను అతిక్రమించరాదని ప్రజలకు ఇందుమూలంగా ప్రకటించడమైనది.

అత్యధిక ఎత్తుతో కూడిన లోడ్‌తో వెళ్లు వాహనములకు సంభవించే ప్రమాదాలు దిగువ విధంగా ఉంటాయి:
i) హైట్‌గేజ్‌కు ప్రమాదం మరియు తదుపరి రహదారికి మరియు అలాగే రైల్వే లైన్‌కు అవరోధం కలుగుతుంది.
ii) వాహనములపై తీసుకెళ్లు సామాగ్రికి లేదా పరికరాలకు లేదా వాహనములకు సైతం ప్రమాదం సంభవించవచ్చును.
iii) కండక్టర్లను తాకుట లేదా వాటి యొక్క ప్రమాదకర సమీపానికి వెళ్లు కారణంగా అగ్ని ప్రమాదం సంభవించవచ్చును మరియు ప్రాణాంతకం కావచ్చును.

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, సికింద్రాబాద్

A0457

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia డ.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

ప్రొఫార్మా 10-1
బహిరంగ ప్రకటన

PUB/1350

దిగువ సూచించిన సెక్షన్‌లో పూర్తి చేయబడిన సెక్షన్ పైగల రైల్వే లైన్లు మరియు ఆవరణలను వినియోగించు వారందరికీ ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది:

సెక్షన్

సికింద్రాబాద్: కాజిపేట్-బల్లార్షా సెక్షన్ మధ్య కొత్త BG మూడవ లైన్ నిర్మాణం- దక్షిణ మధ్య రైల్వేలో సికింద్రాబాద్ డివిజన్‌లో ప్రయాణీకుల బహిరంగ రవాణా కొరకు కి.మీ.203.457 నుండి 214.653 వరకు సిర్పూర్ కాగజ్‌నగర్ (SKZR) మరియు ఆసిఫాబాద్ రోడ్ (ASAF) స్టేషన్ల మధ్య BG మూడవ లైన్ కొరకు కొత్త OHE విద్యుదీకరణ.

దక్షిణ మధ్య రైల్వేలో ప్రయాణీకుల బహిరంగ రవాణా మరియు ఫ్రైట్ సర్వీసెస్ ఆపరేషన్ కొరకు **సిర్పూర్ కాగజ్‌నగర్ (SKZR) మరియు ఆసిఫాబాద్ రోడ్ (ASAF) స్టేషన్ల OHE లొకేషన్ నెం.203/28 (Km/Ch: 203/447.75m) నుండి 215/02 (Km/Ch.215/39.50) వరకు** సిర్పూర్ కాగజ్‌నగర్ (SKZR) మరియు ఆసిఫాబాద్ రోడ్ (ASAF) స్టేషన్ల మధ్య విద్యుదీకరణతో బిజి మూడవ లైన్ కొత్త OHE నుండి 25000 ఓల్ట్, 50Hz, a.c. ఓవర్‌హెడ్ ట్రాక్షన్ వైర్లలో తేది: 25-04-2025న లేదా ఆ తర్వాత విద్యుత్ సరఫరా జరుగును. సదరు తేదీన మరియు సదరు తేది నుండి అన్ని వేళలా ఓవర్‌హెడ్ ట్రాక్షన్ లైన్లలో విద్యుత్ సరఫరా జరుగుతున్నట్టుగా పరిగణించబడును మరియు అనధీకృత వ్యక్తి ఎవరూ సదరు ఓవర్ హెడ్ లైన్ సమీపంలో పని చేయరాదు లేదా సమీపించరాదు.

ప్రొఫార్మా 10-2
(ACTM Para 21020, Vol II, Part I : Correction Slip No. 32, Dated 09-10-2020) 25kV ac ELEC ట్రాక్షన్ ప్రారంభం
"రహదారి వినియోగదారులకు హెచ్చరిక"

దిగువ సూచించిన సెక్షన్‌లో 25KV AC ఎలక్ట్రిక్ ట్రాక్షన్ ప్రారంభానికి సంబంధించి ప్రజలకు సమాచారమిచ్చు నిమిత్తం ఈ విధంగా ప్రకటించడమైనది:

సెక్షన్

సికింద్రాబాద్: కాజిపేట్-బల్లార్షా సెక్షన్ మధ్య కొత్త BG మూడవ లైన్ నిర్మాణం- దక్షిణ మధ్య రైల్వేలో సికింద్రాబాద్ డివిజన్‌లో ప్రయాణీకుల బహిరంగ రవాణా కొరకు కి.మీ.203.457 నుండి 214.653 వరకు సిర్పూర్ కాగజ్‌నగర్ (SKZR) మరియు ఆసిఫాబాద్ రోడ్ (ASAF) స్టేషన్ల మధ్య BG మూడవ లైన్ కొరకు కొత్త OHE విద్యుదీకరణ.

దక్షిణ మధ్య రైల్వేలో ప్రయాణీకుల బహిరంగ రవాణా మరియు ఫ్రైట్ సర్వీసెస్ ఆపరేషన్ కొరకు **సిర్పూర్ కాగజ్‌నగర్ (SKZR) మరియు ఆసిఫాబాద్ రోడ్ (ASAF) స్టేషన్ల OHE లొకేషన్ నెం.203/28 (Km/Ch: 203/447.75m) నుండి 215/02 (Km/Ch.215/39.50) వరకు** సిర్పూర్ కాగజ్‌నగర్ (SKZR) మరియు ఆసిఫాబాద్ రోడ్ (ASAF) స్టేషన్ల మధ్య విద్యుదీకరణతో బిజి మూడవ లైన్ కొత్త OHE నుండి లైవ్ ట్రాక్షన్ వైర్ ప్రమాదకర సమీపానికి వెళ్లకుండా అత్యధిక ఎత్తుగల లోడ్స్‌తో వెళ్ళు వాహనములను నివారించు నిమిత్తం **రోడ్ లెవల్‌కు ఎగువన 4.78m స్పష్టమైన గరిష్ఠ ఎత్తుతో అన్ని, లెవల్ క్రాసింగ్స్ వద్ద హైటగేజ్‌లు స్థాపించబడినవి.**

లోడ్‌తో వెళ్లు వాహనముల యొక్క కార్యార్థం కొరకు పైన నిర్దిష్టపరచిన ఎత్తుని గమనించవలసిందిగా మరియు రహదారి వాహనములనందు తీసుకెళ్లు లోడ్‌లు ఎట్టి పరిస్థితుల్లోనూ హైట్ గేజ్‌లను అతిక్రమించరాదని ప్రజలకు ఇందుమూలంగా ప్రకటించడమైనది.

అత్యధిక ఎత్తుతో కూడిన లోడ్‌తో వెళ్లు వాహనములకు సంభవించే ప్రమాదాలు దిగువ విధంగా ఉంటాయి:
i) హైట్‌గేజ్‌కు ప్రమాదం మరియు తదుపరి రహదారికి మరియు అలాగే రైల్వే లైన్‌కు అవరోధం కలుగుతుంది.
ii) వాహనములపై తీసుకెళ్లు సామాగ్రికి లేదా పరికరాలకు లేదా వాహనములకు సైతం ప్రమాదం సంభవించవచ్చును.
iii) కండక్టర్లను తాకుట లేదా వాటి యొక్క ప్రమాదకర సమీపానికి వెళ్లు కారణంగా అగ్ని ప్రమాదం సంభవించవచ్చును మరియు ప్రాణాంతకం కావచ్చును.

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, సికింద్రాబాద్

A0458

వార్ వన్‌సైడ్ కాదు..

మరింత ముదురుతున్న వాణిజ్య యుద్ధం • అమెరికా-చైనా మధ్య హీటెక్కుతున్న ట్రేడ్ వార్

ట్రంప్ బ్లాక్‌మెయిల్ చేస్తున్నారంటున్న డ్రాగన్ • నేటి నుంచే పెంచిన టారిఫ్‌లు అమల్లోకి

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇప్పుడు హాట్ టాపిక్.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ప్రతీకార సుంకాలే.

అయితే ట్రంప్ అనుకున్నది ఒకటి.. అవుతున్నది మరొకటిలా తయారైంది పరిస్థితి. అగ్రరాజ్యం అధినేతకు చైనా ఎంతకీ మింగుడుపడటం లేదుమరి.

అమెరికా ప్రతీకార సుంకాలకు ప్రపంచ దేశాలు ఆలోచనలకే పరిమితమైతే.. డ్రాగన్ మాత్రం దీటుగా స్పందించింది. తామూ సుంకాలు వేస్తామని తేల్చిచెప్పింది. దీంతో వెనుకకు తగ్గకపోతే మరో 50 శాతం సుంకాలు తప్పవని ట్రంప్ హెచ్చరించినా తగ్గేదేలే అంటున్నది చైనా.

బీజింగ్/వాషింగ్టన్, ఏప్రిల్ 8: వాణిజ్య యుద్ధం ముదురుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. అమెరికాతో చైనా ఢీ అంటే ఢీ అంటుండటంతో వార్ వన్‌సైడ్ కాదని స్పష్టమైపోతున్నది మరి. అగ్రరాజ్యం అధినేత డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ప్రతీకార సుంకాలపై డ్రాగన్ కూడా అంతే దూకుడుతో వ్యవహరిస్తున్నది. అమెరికా దిగుమతుల్లో చైనా వాటా 13.4 శాతంగా ఉన్నది. బుధవారం నుంచి అమల్లోకి వచ్చే అదనపు టారిఫ్‌ల్లో చైనాపై ట్రంప్ 34 శాతం విధించారు. దీనికి దీటుగా చైనా కూడా తమ దేశంలోకి వచ్చే అమెరికా వస్తూత్పత్తులపై గురువారం నుంచి మరో 34 శాతం సుంకాలుంటాయని తేల్చిచెప్పింది. అయితే ఈ నిర్ణయాన్ని వెనుకకు తీసుకోకపోతే అదనంగా మరో 50 శాతం సుంకాలు తప్పవని ట్రంప్ సోమవారం తన సోషల్ మీడియా ట్రూత్ సోషల్‌లో హెచ్చరించారు. ఇదే జరిగితే ఇప్పటికే పడుతున్న 20 శాతం సుంకాలతో చైనా వస్తూత్పత్తులపై అమెరికాలో సుంకాల భారం మొత్తంగా 104 శాతానికి చేరుతుంది. మరోవైపు ట్రంప్ బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్నారని చైనా దుయ్యబట్టింది. అంతేగాక ఈ విషయంలో ఎంతదాకైనా వెళ్తామని మంగళవారం కుండబద్దలు కొట్టింది.

చివరిదాకా పోరాడుతాం

ఈ ట్రేడ్ వార్‌లో చివరిదాకా పోరాడేందుకు సిద్ధమని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి లిన్ జైన్ స్పష్టం చేశారు. ఆ దేశ వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి సైతం అమెరికా బ్లాక్‌మెయిల్ సంస్కృతికి చైనా ఎప్పటికీ తలొగ్గబోదన్నారు. ఈ విషయంలో ఎంతదాకైనా వెళ్తామని తేల్చిచెప్పారు. ట్రంప్ తప్పు మీద తప్పు చేస్తున్నారని హెచ్చరించారు. నిజానికి అమెరికా అధ్యక్ష పీఠం ఎక్కిన వెంటనే చైనాపై ట్రంప్ 20 శాతం అదనపు సుంకాలు వేశారు. కాగా, ప్రతీకార సుంకాలు చైనా ప్రొడక్ట్స్ ధరలను అమెరికా మార్కెట్లలో విపరీతంగా పెంచనున్నాయి. దీనివల్ల చైనాకు భారీగా నష్టమే. ఇక ఇప్పటికే చైనా మందగమనాన్ని ఎదుర్కొంటున్నది. ఈ టారిఫ్ వార్‌తో చైనా ఆర్థిక వృద్ధిరేటు 2 నుంచి 2.5 శాతం తగ్గవచ్చన్న అంచనాలున్నాయి.

హాలీవుడ్ సినిమాలపై చైనా నిషేధం?

అమెరికాతో చైనా వాణిజ్య యుద్ధం హాలీవుడ్ సినీ పరిశ్రమనూ తాకింది. చైనాలో విడుదలయ్యే హాలీవుడ్ సినిమాలపై నిషేధం విధించాలని డ్రాగన్ యోచిస్తున్నది. ట్రంప్ తాజా సుంకాల బెదిరింపు నేపథ్యంలోనే ఈ దిశగా అడుగులు పడుతున్నాయి. మరోవైపు ఇదే గనుక జరిగితే హాలీవుడ్ పరిశ్రమకు భారీగా ఆదాయం తగ్గిపోనున్నది.

టారిఫ్‌లు వద్దు: మస్క్

టారిఫ్‌ల విషయంలో వెనుకకు తగ్గాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు టెస్లా అధినేత ఎలాన్ మస్క్ వ్యక్తిగతంగా విజ్ఞప్తి చేసినట్టు వార్తలొస్తున్నాయి. చైనాపై మరో 50 శాతం అదనపు సుంకాలుంటాయన్న హెచ్చరికల నేపథ్యంలో ఇది ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది.



చమురు ధరలు పతనం

వాణిజ్య యుద్ధం సెగ అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలపైనా పడుతున్నది. బ్యారెల్ ముడి చమురు రేటు 50 డాలర్లకు దిగజారింది. దీంతో చమురు, ఇంధన, ఖనిజాల ఎగుమతులపైనే ఆధారపడ్డ రష్యా.. అమెరికాపై మండిపడుతున్నది. రష్యా అధ్యక్షుడు ఈ సంక్షోభం నివారణపై దృష్టి సారించడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది. నిజానికి ఇటీవలి టారిఫ్‌ల్లో రష్యాను అమెరికా మినహాయించింది. అయినప్పటికీ ట్రేడ్ వార్ ప్రభావం పరోక్షంగా రష్యాకు తాకుతున్నది. దీంతో రష్యా ఏ రకంగా ముందుకెళ్తుందన్నది ప్రస్తుతం చర్చనీయాంశమవుతున్నది.



మాంద్యంలోకి అమెరికా!

కొత్త టారిఫ్ విధానంతో అమెరికాకు మాంద్యం ముప్పు పొంచి ఉన్నదని ఆ దేశ ఆర్థిక సేవల దిగ్గజం జేపీ మోర్గాన్ సీఈవో జేమీ డైమన్ హెచ్చరించారు. ట్రంప్ దూకుడు ప్రపంచాన్ని వాణిజ్య యుద్ధం వైపునకు ఎగదోస్తున్నదని ఒకింత ఆందోళన వ్యక్తం చేశారు.

ద్వైపాక్షిక వాణిజ్యంపై దృష్టి

టారిఫ్ వార్ నేపథ్యంలో అమెరికాతో ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చర్చల్ని భారత్ వేగవంతం చేస్తున్నది. ఈ క్రమంలోనే ఈ అంశంపై భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్ జైశంకర్, అమెరికా సెక్రటరీ ఆఫ్ స్టేట్ మార్కో రుబియో ఫోన్‌లో సంభాషించుకున్నారు.

ఆగిన జేఎల్ఆర్ ఎగుమతులు

అమెరికాకు జాగ్వార్ అండ్ లాండ్‌రోవర్ (జేఎల్ఆర్) కార్ల ఎగుమతుల్ని టాటా గ్రూప్ తాత్కాలికంగా ఆపేసింది. అమెరికాలోకి వచ్చే కార్లపై 25 శాతానికి పెరిగిన దిగుమతి సుంకాల నేపథ్యంలో ఒక నెల విరామం ఇచ్చినట్టు కంపెనీ వర్గాలు చెప్తున్నాయి. ప్రస్తుత పరిస్థితులను సమీక్షించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. కాగా, వాచీలు తదితర మరికొన్ని లగ్జరీ ఉత్పత్తుల ఎగుమతులూ అమెరికాకు నిలిచిపోతున్నాయి.

మొబైల్స్ ఎగుమతులు హైజంప్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: మొబైల్ ఫోన్ల ఎగుమతులు భారీగా పెరిగాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి రూ. 2 లక్షల కోట్ల విలువైన ఫోన్లు ఇతర దేశాలకు ఎగుమతి కాగా, వీటిలో రూ.1.5 లక్షల కోట్ల విలువైన ఐఫోన్లు ఉన్నాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. అంతక్రితం ఏడాది ఎగుమతైన ఫోన్లతో పోలిస్తే 54 శాతం అధికమన్నారు. గడిచిన పదేండ్లలో దేశీయంగా ఎలక్ట్రానిక్స్ తయారీ ఐదింతలు పెరగగా, ఎగుమతులు ఆరు రెట్లు పెరిగాయన్నారు.

కోలుకున్న స్టాక్ మార్కెట్లు

ముంబై, ఏప్రిల్ 8: దేశీయ స్టాక్ మార్కెట్లు తిరిగి కోలుకున్నాయి. సుంకాల దెబ్బకు కుప్పకూలిన సూచీలు ఆ మరుసటి రోజు మంగళవారం భారీగా లాభపడ్డాయి. ఆసియా, యూరప్ మార్కెట్లు భారీగా లాభపడం కలిసొచ్చింది. దీంతో ఇంట్రాడేలో 1,700 పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 1,089 పాయింట్లు ఎగబాకి 74,227 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 374.25 పాయింట్లు అందుకొని 22,535.85 పాయింట్ల వద్ద ముగిసింది. గత మూడు రోజులుగా నష్టపోయిన సూచీ భారీగా లాభపడటం విశేషం. దీంతో మదుపరులు రూ.7 లక్షల కోట్లకు పైగా సంపదను పోగేశారు. బీఎస్ఈలో లిస్టైన కంపెనీల మార్కెట్ విలువ రూ.7,32,042.69 కోట్లు పెరిగి రూ.3,96,57,703.44 కోట్లకు చేరుకున్నది. బ్లూచిప్ సంస్థలైన ఎస్బీఐ, ఎల్అండ్‌టీ, యాక్సిస్ బ్యాంక్, టైటాన్, బజాజ్ ఫైనాన్స్, జొమాటో షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. ఆయిల్ అండ్ గ్యాస్ రంగ షేరు 2.58 శాతం లాభపడి టాప్ గెయినర్‌గా నిలువగా..కన్జ్యూమర్ డ్యూరబుల్ 2.38 శాతం, టెలికాం 2.32 శాతం, ఇండస్ట్రీ 2.03 శాతం, ఎనర్జీ 2.03 శాతం, టెక్నాలజీ 1.97 శాతం, హెల్త్‌కేర్ 1.94 శాతం, ఐటీ 1.77 శాతం పెరిగాయి.

పీఎన్‌బీ హైదరాబాద్ సీజీఎంగా సునీల్ కుమార్

హైదరాబాద్, ఏప్రిల్ 8: పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) హైదరాబాద్ జోన్ చీఫ్ జనరల్ మేనేజర్(సీజీఎం)గా సునీల్ కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. బ్యాంకింగ్ రంగంలో మూడు దశాబ్దాలకు పైగా అనుభవం ఉన్న సునీల్ కుమార్.. బ్యాంక్‌లో పలు హోదాల్లో పనిచేశారు.

ఆ రాక్షసులకు ఉరే సరి

మొదటిపేజీ తరువాయి...

ఉంటుంది. దీంతో ఈ కేసులో ఎన్ఐఏ కోర్టు నుంచి వచ్చిన నివేదనను (రెఫర్డ్ అప్పీల్‌ను) హైకోర్టు ఆమోదిస్తూ జస్టిస్ కే లక్ష్మణ్, జస్టిస్ పీ శ్రీసుధలతో కూడిన హైకోర్టు ధర్మాసనం మంగళవారం చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. ఒకేసారి ఐదుగురు దోషులకు ఉరిశిక్షను ఖరారు చేయడం హైకోర్టు చరిత్రలో ఇదే తొలిసారి. అమాయకులను లక్ష్యంగా చేసుకుని దోషులు ఉగ్రదాడికి పాల్పడ్డారని, ఇది వ్యక్తులపైనే కాకుండా సభ్య సమాజంపై జరిగిన దాడి అని హైకోర్టు పేర్కొన్నది. పిల్లలు, ఆడవాళ్లు అనే కనికరం లేకుండా బాంబు దాడులకు పాల్పడటం అసాధారణ నేరమని వ్యాఖ్యానించింది. ఓ మహిళ, ఆమె గర్భంలో ఉన్న శిశువు సహా 18 మందిని పొట్టనబెట్టుకున్న దోషులకు ఉరిశిక్ష విధించడం సరైనదేనని స్పష్టం చేసింది.

ఐదుగురు దోషులకు ఉరిశిక్ష

ఈ కేసులో ప్రధాన నిందితుడు మహమ్మద్ రియాజ్ అలియాస్ రియాజ్ భత్కల్ పరారీలో ఉన్నాడు. మిగిలిన ఐదుగురు దోషులైన అసదుల్లా అక్తర్ అలియాస్ హద్దీ అలియాస్ తబ్రెజ్ అలియాస్ డేనియల్ అలియాస్ అసద్, జియా ఉర్ రెహమాన్ అలియాస్ వఫాస్ అలియాస్ జావేద్ అలియాస్ అహ్మద్ అలియాస్ నబీల్ అహమ్మద్, మహ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్ అలియాస్ మోను, మహమ్మద్ అహ్మద్ సిద్ధిబప అలియాస్ యాసిన్ భత్కల్ అలియాస్ షారుఖ్, ఇజాజ్ షేక్ అలియాస్ సమర్ అర్మాన్ తుండె అలియాస్ సాగర్ అలియాస్ ఇజాజ్ సయ్యద్ షేక్‌లకు ఎన్ఐఏ కోర్టు విధించిన మరణశిక్షను హైకోర్టు సమర్థించింది.

రాజస్థాన్, ఢిల్లీల్లో అరెస్టులు

హైదరాబాద్ మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని దిల్‌సుఖ్‌నగర్‌లో 2013 ఫిబ్రవరి 2న రాత్రి 7 గంటల సమయంలో తొలి బాంబు పేలుడు జరిగింది. 107 నంబర్ బస్టాప్ వద్ద ఈ పేలుడు జరిగిన కొద్ది క్షణాలకే కోణార్క్ థియేటర్ సమీపంలోని ఏ-1 మిర్చి సెంటర్ వద్ద రెండో పేలుడు సంభవించింది. ఈ పేలుళ్ల ధాటికి మొత్తం 18 మంది మరణించగా, మరో 131 మంది గాయపడ్డారు. ఒక మహిళతోపాటు ఆమె గర్భంలో ఉన్న శిశువుకు కూడా గాయాలయ్యాయి. ఇండియన్ ముజాహిదీన్ ఉగ్రసంస్థ కుక్కర్లలో బాంబులు పెట